# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 104 | విశాఖపట్నం | 13-1-2026 మంగళవారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 104 | VISAKHAPATNAM | 13-1-2026 TUESDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



**రిపోర్టర్లు కావలెను**

పతాకం న్యూస్ — PATHAKAM NEWS TELEGU DAILY — తెలుగు దినపత్రిక

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902





ప్రయాణికులతో కిక్కిరిసిన విశాఖ రైల్వేస్టేషన్




నిద్రలో చెమటలు పడుతున్నాయా?




టోల్‌గేట్స్ వద్ద విపరీతమైన రద్దీ..

## విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను

# గాడిలో పెట్టాం: చంద్రబాబు

- తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు తాను వ్యతిరేకించలేదు
- నల్లమలసాగర్ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు
- సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో చంద్రబాబు సమీక్ష




**అమరావతి, పతాకం న్యూస్:** పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించినప్పుడు తాను ఎప్పుడూ అడ్డు చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఆయన మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదని స్పష్టం చేశారు. ఎగువ నుంచి విడుదల చేసిన నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తరలించి వాడుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకోవచ్చని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను తాము నిలబెట్టామని, వారిలో విశ్వాసాన్ని కల్పించామని ఆయన అన్నారు. 2025 సంవత్సరం మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామని అన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా మరింత కష్టించి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమలు చేసిన పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన వివరాలను ఆయన పేర్కొన్నారు. రాజధాని అమరావతిని గతంలో శ్మశానం, ఎడారి అని హేళన చేశారని, కానీ ఇప్పుడు అది ఒక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని ఆయన అన్నారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని, అది పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడలేదని అన్నారు.

త్వరలో భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంటును కేంద్ర ప్రభుత్వం సహకారంతో కాపాడుకున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని స్పష్టం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయని అన్నారు. పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందని అన్నారు.

## జిల్లాలు పునర్ వ్యవస్థీకరిస్తాం: రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, పతాకం న్యూస్:** తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. టీజీఓ (తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్) డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.




షిర్డీ సాయిబాబాను దర్శించుకున్న లోకేశ్ దంపతులు

## ఏపీ యువతకు చంద్రబాబు వెన్నుపోటు: జగన్



**తాడేపల్లి, పతాకం న్యూస్:** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వామి వివేకానంద ఆలోచనలను ఆయన ప్రస్తావిస్తూ... యువత ఏకాగ్రత, లక్ష్యంతో కృషి చేస్తే దేశం బలపడుతుందని వివేకానంద నమ్మారని వివరించారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో యువత మాత్రం ఆ ఆశయానికి భిన్నంగా ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 త్రైమాసికాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్లు చెల్లించలేదని, రూ.4,900 కోట్ల విద్యా దీవెన, రూ.2,200 కోట్ల వసతి దీవెన బకాయిలు పేరుకుపోయాయని జగన్ విమర్శించారు. మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన... నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి కూడా (తరువాయి 2వ పేజీలో)

## ఏపీలో ఐఏఎస్ అధికారుల బదిలీలు




**అమరావతి, పతాకం న్యూస్:** ఏపిలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. 14 మంది ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం సోమవారం బదిలీ చేసింది. గుంటూరు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాసులును బదిలీపై మార్కాపురం జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. మార్కాపురం జేసీగా ఉన్న రోణంకి గోపాలకఅష్ణను వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీగా నియమించింది.


పతాకం న్యూస్ — APTEL/25/A2082 — PATHAKAM NEWS TELEGU DAILY — తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..
అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..
పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS
State Bank of India
A/c No: 44576280686
IFSC:SBIN00021297
DUVVADA BRANCH


## పోలవరం-నల్లమల సాగర్‌తో తెలంగాణకూ ఉపయోగమే: నిమ్మల

**అమరావతి, పతాకం న్యూస్:** పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరాలను సుప్రీంకోర్టు డిస్పోజ్ చేయడంపై ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గోదావరి ఎగువన కాళేశ్వరానికి ఏ మాదిరిగా అనుమతి ఇచ్చారో అదే విధంగా దిగువన పోలవరం-నల్లమలసాగర్?కు అనుమతి ఇవ్వాలనే అభిప్రాయాన్ని మంత్రి నిమ్మల వ్యక్తం చేశారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న 3,000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు మాత్రమే వాడుకుంటామని మంత్రి నిమ్మల వివరించారు. ఈ ప్రాజెక్టు మూలంగా తెలంగాణాకు ఏ విధమైన నష్టం లేదని ముందు నుంచి తాము చెబుతూనే ఉన్నామని నిమ్మల తేల్చి చెప్పారు. తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో కలిసి అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని నిమ్మల గుర్తు చేశారు.



పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

## కార్పొరేటు ప్రేమ!

స్వదేశీ గురించి, ఆత్మనిర్భరత గురించీ ఉపన్యాసాలు దంచే మోడీ సర్కారు కార్పొరేటు పక్షపాతం మరోసారి వెల్లడైంది! ప్రభుత్వానికి రావాల్సిన పన్నులను ఎగ్గొట్టి, పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన కార్పొరేటు టెలికం కంపెనీ వొడాను నాలుగేళ్ల క్రితమే ఏలినవారు ఎంతో దయతో, పెద్ద మనసుతో ఆదుకున్నారు. నష్టాలతో సహా 49 శాతం వాటా తీసుకొని దాని ఉనికికి ఊపిరి పోశారు. అదే సందర్భంలో ప్రభుత్వరంగ సంస్థ బిఎస్‌ఎన్‌ఎల్ విస్తరణపైనా, మనుగడపైనా తీవ్ర నిర్లక్ష్యమూ, నిరాదరణ ప్రదర్శించటమే కాదు; సాక్షాత్తూ కొందరు బిజెపి కేంద్ర మంత్రులు బాధ్యతా రాహిత్యంగా నిందా వ్యాఖ్యలు చేశారు కూడా! మోడీ ప్రభుత్వం ఊహించనంత ఊతమిచ్చినా వొడా -- ఐడియా (విఐ) కష్టాల్లోంచి గట్టెక్కలేదు. దీంతో, కేంద్ర ప్రభుత్వం తాజాగా మరోసారి హృదయం విశాలం చేసుకొని, రూ.87, 695 కోట్ల బకాయిలపై మారటోరియం ప్రకటించింది. ఈ మొత్తాన్ని ఐదేళ్ల తరువాత- అంటే 2031 నుంచి మొదలుపెట్టి, పదేళ్ల పాటు తీరిగ్గా చెల్లించవొచ్చని ఉపశమనం కలిగించింది. అంతేకాదు; బకాయిలపై వడ్డీని రద్దు చేసింది. వొడా - ఐడియాకు ఈ బంపర్ బొనాంజాను ప్రకటించటం ద్వారా మోడీ సర్కారు తన కార్పొరేటు మైత్రీబంధాన్ని మరోసారి బట్టబయలు చేసుకొంది. కార్పొరేట్ల సేవకు అది ఎంతగా పరితపిస్తుందో, ప్రజా ప్రయోజనాలను ఎంత నిస్సిగ్గుగా తాకట్టు పెడుతుందో చెప్పటానికి ఈ ఉదంతం ఒక ఉదాహరణ. బ్రిటన్ నేపథ్యం ఉన్న వొడా ఫోన్ కంపెనీ 2018లో ఐడియాలో విలీనమై, వొడా - ఐడియా (విఐ)గా మారింది. అప్పుడు అందులో వొడా వాటా 49 శాతం కాగా, ఆదిత్య బిర్లా కంపెనీ వాటా 27 శాతం. వొడా ఫోనుకు దాదాపు రూ. లక్షా 80 వేల కోట్ల అప్పులు ఉన్నాయి. స్పెక్ట్రమ్ యూసేజ్ చార్జీల కింద ప్రభుత్వానికి రూ.58 వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. విలీనం తరువాత కూడా ఈ కంపెనీ పరిస్థితి అప్పుల కుప్పగానే మిగలటంతో- 2021లో ఆ సంస్థ ఛైర్మన్ హోదాలో కుమార మంగళం బిర్లా కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. టెలికం రంగంలో గుత్తాధిపత్యం సాగితే వినియోగదారుడికి నష్టం జరుగుతుందని, కాబట్టి విఐని కాపాడాలని ఆ కార్పొరేట్ అధిపతి విన్నవించారు. దానిపై ఆగమేఘాల మీద స్పందించిన మోడీ ప్రభుత్వం తనకు రావాల్సిన బకాయిలను ఈక్విటీలుగా మార్చేసి, ఆ నష్టాల కంపెనీలో వాటాదారుగా చేరిపోయింది. అదే సమయంలో దేశం నలుమూలలా నెట్‌వర్క్ కలిగి ఉన్న భారత ప్రభుత్వ టెలికం సంస్థ బిఎస్‌ఎన్‌ఎల్ ఆధునీకరణకు అనేక అడ్డంకులు కల్పించింది. కాళ్లకు బంధాలు వేసి, కార్పొరేటు కంపెనీలతో పోటీ పడమని ఏకాకిగా వదిలేసింది. అవసరమైన సందర్భాల్లో ఊతం ఇవ్వకపోగా, వొట్టి అసమర్థ సంస్థ అని నిందలు మోపింది. ప్రజల సంస్థను ఇంతగా నిర్లక్ష్యానికి గురి చేసి, కార్పొరేటు వొడాను భుజాని కెత్తుకోవటం ఎంతటి సిగ్గుమాలిన చర్యో ప్రజలకు అర్థమవుతున్నా పాలకులకు పట్టింపు లేకపోవటం నేటి దౌర్భాగ్యం! అశేష త్యాగాలతో ఆవిర్భవించిన విశాఖ ఉక్కు కర్మాగారం పట్ల తీవ్ర నిరాదరణ కనపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం- వొడా కంపెనీకి ఇన్ని అండదండలు ఎందుకిస్తోంది? సొంత గనులు కేటాయిస్తే చాలు, అద్భుతాలు సాధించే అవకాశం ఉన్న స్టీల్‌ప్లాంటును నిలువునా నిర్వీర్యం చేయటానికే ఎందుకు బరి తెగిస్తోంది? కొంత భరోసానిచ్చి, బాసటగా నిలిస్తే- ఎంతో సాధించటానికి తమ శక్తియుక్తులను ఉపయోగించగల ఉద్యోగులను, కార్మికులను ఎందుకు వదిలించుకుంటోంది? ఇలాంటి ప్రశ్నలు ప్రజల నుంచి, మేధావుల నుంచి ఎన్ని ఎదురైనా నిక్కచ్చియైన సమాధానం ఒక్కటి కూడా మోడీ ప్రభుత్వం దగ్గర లేదు. ప్రభుత్వరంగాన్ని నూటికి నూరు పాళ్లూ నిర్వీర్యం చేసి, కార్పొరేటు శక్తుల అడుగులకు మడుగులొత్తటమే దాని లాలూచీ. ప్రజాధనంతో నిర్మితమై, కార్మికుల శ్రమతో అభివృద్ధి చెందిన ప్రభుత్వ రంగ సంస్థలను ఉనికిలో లేకుండా చేస్తే కార్పొరేట్ల లాభదాహానికి అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. తాజాగా ఇండిగో విమాన యాన సంస్థ సృష్టించిన సంక్షోభమే దీనికి నిదర్శనం. మోడీ ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే- కార్పొరేట్ల గుత్తాధిపత్యమే అన్ని రంగాలనూ ఆక్రమిస్తుంది. అది దేశానికి, ప్రజాహితానికి పెను ప్రమాదం. కాబట్టి, వొడా ఫోను మనుగడ భారాన్ని ప్రజలపై రుద్దే కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలి.

## ప్రయాణికులతో కిక్కిరిసిన విశాఖ రైల్వేస్టేషన్



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** సంక్రాంతి ప్రయాణికులతో రైళ్లు కిక్కిరిశాయి. సోమవారం విశాఖ రైల్వే స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫామ్‌లు కిటకిటలాడాయి. విజయవాడ, సికింద్రాబాద్, చెన్నై, భువనేశ్వర్ తదితర ప్రాంతాల నుంచి విశాఖకు చేరిన ప్రయాణికులతోపాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో స్టేషన్‌లో జాతరను తలపించింది. రిజర్వేషన్ బెర్తులు, సీట్లు పొందినవారితోపాటు జనరల్ టికెట్లతో ప్రయాణించేందుకు బయలుదేరిన వారితో కోచ్‌లు కిక్కిరిసిపోయాయి. ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్, వందేభారత్ రైళ్లతోపాటు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లు రద్దీగా మారాయి. విశాఖ నుంచి విజయవాడ వెళ్లే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు (12717) సోమవారం కూడా రద్దీ కొనసాగింది. అన్నవరం,సామర్లకోట, అనపర్తి, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, నూజివీడు, విజయవాడ వెళ్లాల్సిన ప్రయాణికులు ఈ రైలును ఆశ్రయించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తమైన జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. రైలు ప్లాట్‌ఫామ్ మీదకు చేరిన వెంటనే ప్రయాణికుల కోచ్‌ల్లో ఎగబాకకుండా కట్టుదిట్టంగా వ్యవహరించారు. జనరల్ కోచ్‌ల వద్ద ప్రయాణికులను క్యూలో నిలబెట్టారు. విజయవాడ నుంచి వచ్చిన రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ స్టేషన్‌కు చేరిన తర్వాత ప్రయాణికుంతా దిగిన తర్వాత క్యూలో ఉన్న వారికి బోగీల్లో ప్రవేశం కల్పించారు. దీంతో రైలు బయలుదేరే సమయానికి సుమారు రెండు గంటల ముందు స్టేషన్‌కు చేరుకున్నవారికి సీట్లు లభించాయి. జనరల్ కోచ్‌లకు సంబంధించి ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది పొరపాటుపడి రెండు కోచ్‌ల వద్ద క్యూ పద్ధతి పాటించకపోవడంతో కొందరు పరుగులు తీసి ప్రవేశించే సమయంలో తోపులాట జరిగింది. ఇరత ప్రాంతాల నుంచి విశాఖకు చేరిన ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లతోపాటు విశాఖ నుంచి బయలుదేరిన గోదావరి, మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్, ఎల్‌టీటీ, జన్మభూమి, సింహాద్రి, మచిలీపట్నం, విశాఖ, కోణార్క్, ఫలక్‌నూమా రైళ్లలోని రిజర్వేషన్ కోచ్‌లు జనరల్ బోగీలను తలపించాయి. విశాఖ మీదుగా హౌరా, గువహటి వెళ్లే రైళ్లలో జనవర్ కోచ్‌లు మరింత రద్దీగా మారాయి. పండుగ ప్రయాణికులతో గోదావరి ఎక్స్‌ప్రెస్, విశాఖ ఎక్స్‌ప్రెస్, గరీబ్‌రథ్, కోణార్క్, ఫలక్‌నూమా, ఎల్‌టీటీ, కోరమాండల్, మెయిల్, టాటా-ఎర్నాకులం, బొకారో వంటి ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లలో బెర్తులన్నీ నిండిపోయాయి. ప్రయాణికుల వినతి మేరకు విశాఖ, విజయవాడ మధ్య జనసాధారణ్ (అన్ని జనరల్ కోచ్‌లతో) ప్రత్యేక రైలును ప్రవేశపెట్టామని రైల్వే అధికారులు తెలిపారు. 08567 నంబరు గల ప్రత్యేక జనసాధారణ్ రైలు ఈనెల 12, 13, 14, 16, 17, 18న ఉదయం 10 గంటలకు విశాఖలో బయలుదేరి సాయంత్రం 4 గంటలకు విజయవాడ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08568 నంబరు గల ప్రత్యేక రైలు ఈనెల 12, 13, 14, 16, 17, 18న సాయంత్రం 6.30 గంటలకు విజయవాడలో బయలుదేరి అర్ధరాత్రి 12.35 గంటలకు విశాఖ చేరుతుంది.

## కోనసీమ జిల్లాలో రసవత్తరంగా జరుగుతున్న పడవ పోటీలు



**కోనసీమ, పతాకం న్యూస్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. కోనసీమ జిల్లాలో పడవ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం కాలవరేవు తాడిపూడి వంతెన వద్ద ఆత్రేయపురం ఉత్సవం పేరుతో రెండవ రోజు పడవ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు ప్రారంభమైన పడవ పోటీలను ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 22 జట్లు పాల్గొన్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ బోటు ఫెస్టివల్ ను చూసేందుకు ఇతర రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి కూడా చూసేందుకు తరలివచ్చారు.

## లొంగపర్తి గ్రామంలో తాగునీటికి అంతరాయం

**అనంతగిరి, పతాకం న్యూస్:**



అనంతగిరి మండలంలోని లొంగపర్తిలో తాగునీటి ఎద్దడి నెలకొంది. దీనితో ఆ గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలపైగా తాగునీటి సమస్యతో విలవిలలాడుతున్నారు. గ్రామానికి తాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన పైపులైన్ కు తరచు మరమ్మత్తులు తలెత్తడంతో తాగునీటి సరఫరా నిలిసిపోయింది. దీనితో ఆదివాసి గిరిజనులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ పాలకులకు, సంబంధిత మండల అధికారులకు గ్రామస్తులు విన్నవించుకున్నప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో చేసేది ఏమీ లేక గ్రామస్తులే ముందుకు వచ్చి గ్రామంలో ఏర్పాటు చేసిన పైపులైన్ మరమ్మతు పనులు చేపట్టినప్పటికీ ఎక్కడ ఆ సమస్య తలెత్తిందో గుర్తించలేని పరిస్థితి నెలకొంది. గత మూడు రోజులుగా మరమ్మతు పనులు చేపడుతూ శ్రమిస్తున్నప్పటికీ తాగునీటి సరఫరా కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సరే పంచాయితీ సంబంధిత మండల ఆర్డబ్ల్యూఎస్ ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి తాగునీటి సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీ కేంద్రానికె తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతుంటే మారుమూల గ్రామాలలో నెలకొన్న తగునీటి సమస్య పరిష్కరించేందుకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని భావన గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మరమ్మతు పనులు చేపట్టి తాగునీటి సరఫరా చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## షిర్డీ సాయిబాబాను దర్శించుకున్న లోకేశ్ దంపతులు



**షిర్డి:** షిర్డీలోని సాయినాథుడ్ని మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి దర్శించుకున్నారు. సాయిబాబాకు నిర్వహించే కాగడ హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ దంపతులకు ఆలయ ట్రస్ట్ సభ్యులు, అధికారులు స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. హారతి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. మంత్రి లోకేశ్ వెంట ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం, శేయస్సు కోసం బాబాను ప్రార్థించినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో సంక్రాంతి పండగ జరుగుతున్న నేపథ్యంలో ఆయన పౌరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సాయి బాబా సమాధిని దర్శనం చేసుకున్న తర్వాత, నారా లోకేశ్? దంపతులు ద్వారకామాయి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే వారిద్దరూ సాయిబాబా గురుస్థానాన్ని కూడా దర్శించుకుని, గురుస్థాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. దర్శనం పూర్తి అయిన అనంతరం, సాయిబాబా సంస్థాన్ సీఈవో గోరక్ష్ గడిల్కర్ నారా లోకేశ్‌కు శాలువా కప్పి సాయిబాబా విగ్రహాన్ని ఇచ్చి సత్కరించారు. ఈ నేపథ్యంలో నారా లోకేశ్ సాయిబాబా సంస్థాన్ సీఈఓ గోరక్ష్ గడిల్కర్‌తో భేటీలో పాల్గొన్నారు. దక్షిణ భారతదేశం నుంచి సాయిబాబా దర్శనం కోసం ప్రతిరోజూ ఎంత మంది భక్తులు శిర్డీకి వస్తారు? సాయిబాబా సంస్థ వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తుంది అనే పలు అంశాల గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్? మాట్లాడుతూ, తాను మొదటిసారి శిర్డీకి వచ్చానన్నారు. సాయిబాబా సమాధి దర్శనం చేసుకునే అదృష్టం తనకు కలిగిందని, ఉదయం కాగడ హారతి చూడటం ఎంతో సంతృప్తిగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. బాబా దర్శనం తర్వాత లోకేశ్ ఆలయ ప్రాంగణానికి వచ్చిన వెంటనే, దర్శనం కోసం వచ్చిన భక్తులు ఆయనతో సెల్ఫీలు, ఫొటోలు తీసుకోవడానికి పోటీ పడ్డారు. అనంతరం లోకేశ్ దంపతులు ప్రైవేట్ విమానంలో తిరుపతికి బయలుదేరారు.

## తెలంగాణ సర్కారుకు షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సుప్రీం స్పష్టం చేసింది. తెలంగాణ తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టును నల్లమల్ల సాగర్‌తో లింక్ చేయడం వల్ల తెలంగాణకు నష్టమని, గోదావరి నీటి కేటాయింపులు ఉల్లంఘన అవుతున్నాయని కోర్టుకు ఆయన వివరించారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు... ఈ పిటిషన్ ను కొనసాగించలేమని, ఈ కేసుతో కర్ణాటక, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలు కూడా ముడిపడి ఉన్నాయని వ్యాఖ్యానించింది. అందుకే, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు (మీడియేషన్ లేదా సివిల్ సూట్) ద్వారా పరిష్కారం కోరవచ్చని సూచించింది. దీంతో, తమ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని సుప్రీంకోర్టుకు సింఘ్వీ తెలిపారు. సివిల్ సూట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు.

## అడ్డూరు గ్రామంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ



**చోడవరం, పతాకం న్యూస్ :** చోడవరంమండల పరిధిలోని అడ్డూరు గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను చోడవరం ఎస్. హెచ్. ఓ అప్పల రాజు సోమవారం పరిశీలిం చారు. గ్రామ భద్రత కోసం సాం కేతిక పరిజ్ఞానాన్ని వినియో గించుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అడ్డూరు గ్రామంలో శాంతి భద్రతను మెరుగుపరిచేందుకు చోడవరం తెలుగు యువత అధ్యక్షుడు యాళ్ల లోవకుమార్ ముందుకు రావడంపై ఎస్. హెచ్. ఓ హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక విరాళం: సీసీ కెమెరాల ఏర్పాటు కోసం లోవ కుమార్ తన వంతు సామాజిక బాధ్యతగా రూ. 50,000/- విరాళాన్ని అందజేశారు. ఎస్. హెచ్. ఓ మాట్లాడుతూ.. "గ్రామాల్లో సీసీ కెమెరాల నిఘా ఉండటం వల్ల నేరాలు తగ్గుతాయని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని" తెలిపారు. యువత ఎప్పుడూ ప్రభుత్వానికి, వారధిగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో, రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ హితం కోరి విరాళం అందించిన యాళ్ల లోవ కుమార్‌ను ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున ఎస్. హెచ్. ఓ ప్రత్యేకంగా అభినందించారు.

(మొదటిపేజీ తరువాయి)

## ఏపీ యువతకు చంద్రబాబు వెన్నుపోటు: జగన్

రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు నిలిపివేయడం వల్ల యువత నైపుణ్యాలు పెంచుకునే అవకాశాలు కూడా దూరమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ పాలనలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, చంద్రబాబు యువతకు వెన్నుపోటు పొడిచారని జగన్ విమర్శించారు. ఇకనైనా మేల్కొని యువతకు అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వానికి సూచించారు.

# సంక్రాంతి ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్



**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఎన్టిఆర్ వర్ధంతి సందర్బంగా సంక్రాంతి ప్రీమియర్ లీగ్ సీజన్ – 2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్) పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ ముందుగా వార్డ్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల పట్ల మక్కువ చూపాలన్నారు. ఈ టోర్నమెంటులో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం మాట్లాడుతూ సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న నాలుగున్నర ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జీవీఎంసీ నిధులు మంజూరు చేయించి నిర్మాణంలో కీలక పాత్ర పోసిస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతి సంబరాలు ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, సీనియర్ నాయకులు బెల్లంకొండ రాజన్ రాజు, ప్రగడ దానయ్య,వై. భాస్కర్ రావు, జాన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైవేపై ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు వెళ్లే వారితో జాతీయ రహదారితో పాటు నగరంలోని రహదారులన్నీ రద్దీగా మారాయి. ఎక్కువ మంది సొంత కార్లు, ద్విచక్ర వాహనాలపై బయలుదేరడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయ్యింది. విజయనగరం, శ్రీకాకుళం వెళ్లే జాతీయ రహదారిపై హనుమంతవాక జంక్షన్ నుంచి ట్రాఫిక్ జామ్ మొదలైంది. ఉదయం 11 నుంచి రాత్రి పది గంటల వరకూ అదే పరిస్థితి కొనసాగింది. అటు నుంచి నగరంలోకి వచ్చేవారు కారుషెడ్ జంక్షన్, ఎండాడ జంక్షన్లు దాటడానికి సుమారు గంటకు పైగా సమయం పట్టింది. ఇక నగరంలో రహదారులు కూడా షాపింగ్ చేసే వారితో రద్దీగా మారాయి. మద్దిలపాలెం జంక్షన్, జగదాంబ సెంటర్, సిరిపురం వీఐపీ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్, డాబాగార్డెన్స్ ప్రాంతాలకు వాహనాలతో వెళ్లడం కష్టంగా మారింది.

## పొల్లూరు జలవిద్యుత్ కేంద్రం పనుల పరిశీలన



**సీలేరు, పతాకం న్యూస్:** సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఐదు, ఆరు యూనిట్ల పనులను విజయవాడ విద్యుత్ సౌద హైడెల్ డైరెక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు. పనుల పురోగతిని దిగువ స్థాయి ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే డొంకరాయి పవర్ కెనాల్ రీచ్ వన్ రీచ్ టులో జరుగుతున్న నిర్వహణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ కెనాల్ మరమ్మతులకు రూ.1.5 కోట్లు కేటాయించి 20 మంది కాంట్రాక్టర్లకు అప్పగించామన్నారు. ఈ పనులు 20 రోజులుగా శరవేగంగా నిర్వహిస్తున్నామన్నారు. దిగువ సీలేరు డొంకరాయి 25 మెగావాట్ల సామర్థ్యం గల జలవిదుత్ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ జరుగుతున్న క్యాపిటల్ ఓవరాయిలింగ్ పనులను త్వరితగతిని పూర్తిచేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట చీఫ్ ఇంజనీర్లు రాజారావు, రవీంద్రరెడ్డి, ఎస్ఈలు జాకీర్ హుస్సేన్, శ్రీనివాసరెడ్డి, ఈఈలు నాగశ్రీనివాసరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## జూద క్రీడలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు: ఏఎస్పీ



**చింతపల్లి , పతాకం న్యూస్:** సంస్కృతి, సాంప్రదాయాల పేరిట కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా అన్నారు. ఆయన మాట్లాడుతూ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండగల పేరిట జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గేమింగ్ చట్టం ప్రకారం కోడిపందాలు నిర్వహించడం చట్ట వ్యతిరేకమని, అటువంటి క్రీడలకు అనుమతులు లేవని అన్నారు. నిబంధనలు అతిక్రమించి జూద క్రీడలు నిర్వహిస్తే బాధ్యులపై చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు, చింతపల్లి, అన్నవరం ఎస్సైలు వీరబాబు, సాయిరాం పాల్గొన్నారు

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ
# భవిష్యత్తు అగమ్యగోచరం



**అనకాపల్లి, పతాకం న్యూస్:** 'కూటమి ప్రభుత్వం వచ్చాక షుగర్ ఫ్యాక్టరీలకు పూర్వ వైభవం వస్తుందని ఆశించాం. గత వైసీపీ ప్రభుత్వంలో మూతపడిన ఫ్యాక్టరీలను కూడా తెరిపించడమే కాకుండా ప్రత్యామ్నాయంగా ఇథనాల్ తయారీ ద్వారా వాటికి ఆర్థిక పరిపుష్ఠిని ఇస్తుందని భావించాం. కానీ జిల్లాలో మిగిలి ఉన్న ఒకే ఒక్క గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో కూడా చెరకు క్రషింగ్ నిలిచిపోయి దాని భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైంది' అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాలోని తాండవ, ఏటికొప్పాక, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. దీంతో జిల్లాలో చెరకు సాగు కూడా తగ్గిపోయింది. అయితే ఎన్నికల సమయంలో జిల్లాలోని షుగర్ ఫ్యాక్టరీలకు పూర్వ వైభవం తెస్తామని, చెరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. జిల్లాలో మూతపడిన సహకార షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించడమే కాకుండా గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని వారు ప్రకటించారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర దాటిపోతున్నా ఆ హామీలు అమలుకు నోచుకోక పోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. తాజాగా గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్ నిలిపి వేయడంతో గోరుచుట్టుపై రోకలిపోటు అన్న చందంగా తమ పరిస్థితి తయారైందని వాపోతున్నారు. ప్రస్తుతం గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్ నిలిపి వేయడంతో చెరకును రైతులు క్రషింగ్ కోసం విజయనగరం జిల్లా రాజాంకు సమీపంలోని సంకిలి షుగర్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నారు. పెట్రోల్‌లో ఇథనాల్ వినియోగాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేయడంతో ఇథనాల్‌కు దేశ వ్యాప్తంగా గిరాకీ పెరిగింది. షుగర్ ఫ్యాక్టరీల్లో కేవలం పంచదార ఉత్పత్తి వల్ల నష్టం తప్ప అటు ఫ్యాక్టరీకి, ఇటు రైతులకు ఎలాంటి లాభాలు ఉండడం లేదు. ఈ నేపథ్యంలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే ఆర్థికంగా అభివృద్ధి ఉంటుందనే ఉద్దేశంతో గోవాడ షుగర్ ఫ్యాక్టరీని అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ సైతం నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదన గత వైసీపీ ప్రభుత్వ హయాం నుంచి ఉన్నా అమలుకు నోచుకోలేదు. ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు అనేది దివాలా తీస్తున్న షుగర్ ఫ్యాక్టరీలకు ఊపిరి పోస్తాయని, ఇందుకు అవసరమైన రుణాలతో పాటు ఇతర రాయితీలు అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం ఆరేళ్ల కిందటే ప్రకటించింది. గత వైసీపీ ప్రభుత్వం తొలుత గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో 30 కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. ఇందుకు తొలి దశ కింద రూ.26 కోట్లు కేటాయించింది. అయితే ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడంతో అప్పట్లో ఆ ప్రతిపాదన మరుగులన పడింది. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధికారులు గత ఏడాది గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో ఏకంగా 60 కిలోలీటర్ల సామర్థ్యం గల ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు కోసం రూ.102 కోట్లు అవసరమని సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపారు. ఇది జరిగి దాదాపు ఏడాది కావస్తున్నా ఇంతవరకు గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదనకు కదలిక రాలేదు. దీంతో పాటు జిల్లాలో మూత పడిన తుమ్మపాల, తాండవ, ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి, ఇథనాల్ ప్లాంట్‌ల ఏర్పాటు ప్రతిపాదన విషయంలోనూ ప్రభుత్వం కనీసం మంత్రివర్గ సమావేశాల్లో చర్చించకపోవడంతో జిల్లాలో మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలకు పూర్వవైభవం వస్తుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నవుతున్నాయి. ఇప్పటికైనా పాలక పెద్దలు చొరవ తీసుకొని మూత పడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి రైతులను ఆదుకోవాలని పలు రైతు సంఘాల నేతలు కోరుతున్నారు.

## సర్వహిత పింఛనుదార్లుకు నూతన వస్త్రాలు పంపిణీ



**గాజువాక, పతాకం న్యూస్:** అగనంపూడి జివిఎంసి 85 వ వార్డు పెదమడక లో నున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది లాగే ఈ సంక్రాంతి కి కూడా పింఛనుదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. విశ్రాంత ఉక్కు అధికారులు పొన్నగశీటి మల్లేశ్వర రావు, పొన్నగశీటి శ్రీనువాసరావు, పొన్నగశీటి రామకృష్ణ దంపతుల ఆర్థిక సహాయంతో ట్రస్ట్ 60 మంది పింఛను దారులకు దాతల చేతుల మీదుగా రూ.20,000/- విలువైన నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగకు ట్రస్ట్ పింఛను దారులకు నూతన వస్త్రాలు ఇచ్చినశీదుకు దాతలకు ట్రస్ట్ వ్యవస్థాపకుడు గుదే సుశీల గజేంద్రరావు కృతజ్ఞతలు తెలియుజేసారు. అనంతరం ఈ నెల పింఛన్లు కూడా పంపిణి చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పొన్నగంటి వెశీకట రమణ, ట్రస్ట్ కార్యదర్శి జామి గణేష్ ప్రతినిధులు గశీధోలి నరసింగరావు కడిమి హనుమంతరావు, శీరశీశెట్టి గోవిందరావు, పొన్నగంటి కొండలరావు, బొండా ఈశ్వరరావు, గంధోలి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి: భాగ్యలక్ష్మి





**మల్కాపురం, పతాకం న్యూస్:** యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకుని, దేశభక్తితో, త్యాగభావంతో జీవించాలని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో సోమవారం నిర్వహించిన యువజన దినోత్సవం లో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ –" ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం గల 100 మంది యువతను అందిస్తే, దేశ భవిష్యత్తు నే మారుస్తాను" అని వివేకానందుడు అన్న మాటను అంతా గుర్తుంచుకోవాలని అన్నారు. గొప్ప కార్యాలను సాధించడానికి, యువత ఎల్లప్పుడూ గొప్ప త్యాగాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ దేవి మాట్లాడుతూ– ప్రస్తుతం దేశంలో ఉన్న యువత నిరుద్యోగంతో, మానసిక ఒత్తిడితో, సామాజిక మాధ్యమాల ఆకర్షణతో, మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాల వాడకంతో దిశా నిర్దేశం లేకుండా, అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు అంజలీదేవి, సంధ్యారాణి, నదియా మరియు పెద్ద సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం భారతదేశంలోని యువజన విధానం పై వాలంటీర్లు బృంద చర్చలు జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు.

## డ్రోన్ సేవలను వినియోగిస్తున్న పోలీసు శాఖ



**చోడవరం, పతాకం న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ డ్రోన్ సేవలను వినియోగించుకుంటోంది. డ్రోన్లతో నిఘా పెట్టి అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తోంది. ప్రస్తుతం జిల్లాలో తొలి విడతగా 19 పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రోన్ల సేవలను వినియోగిస్తున్నారు. ఇది మంచి ఫలితాలను ఇవ్వడంతో వీటి సేవలను విస్తరించనున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారితో పాటు, రహస్య ప్రాంతాల్లో మాదక ద్రవ్యాలు సేవించే వారికి పోలీసు శాఖ ఉపయోగిస్తున్న డ్రోన్లు షాక్‌ను ఇస్తున్నాయి. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే ఆకతాయిల ఆగడాలకు, గొడవలు తెచ్చే రౌడీలకు ముకుతాడు వేసేందుకు కూడా పోలీసుశాఖ అందుబాటులోకి తెచ్చిన డ్రోన్ సేవలు సత్ఫలితాలు ఇస్తున్నట్టు పోలీసు అధికారులు చెబుతున్నారు. నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం తెచ్చిన ఈ డ్రోన్ల ప్రయోగం తమకు చక్కని సహకారంగా మారిందని పోలీసులు అంటున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారితో పాటు మారుమూల ప్రదేశాల్లో గంజాయి తాగేవారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం, అలాగే కాలేజీలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడే ఆకతాయిల ఆట కట్టించడం, బైక్‌లపై విన్యాసాలు చేసేవారిని గుర్తించేందుకు ఈ డ్రోన్లను ఉపయోగించుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. అలాగే వీటిని ట్రాఫిక్ నియంత్రణలో, వీఐపీలు వచ్చే సమయంలో, ఆందోళనల సందర్భాల్లో అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా కోసం కూడా ఈ డ్రోన్ల సహకారం తీసుకొనే ఉద్దేశంతో వీటిని వినియోగంలోకి తెచ్చారు. నేరాల నియంత్రణలో ఈ డ్రోన్లను వినియోగించుకునే వీలుండడంతో పోలీసులు కూడా వీటిపై ఆధారపడుతున్నారు. ఇటీవల కాలంలో చోడవరం పరిధిలో ఈ డ్రోన్ల సహకారంతో శివారు ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న మందుబాబులను గుర్తించి వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పగటిపూట, రాత్రివేళల్లో కూడా ఈ డ్రోన్లను వినియోగించే అవకాశాలుండడంతో పోలీసులు తమ పరిధిలో ఈ డ్రోన్లను వినియోగించి నేరాల నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నారు. బీఎన్ రోడ్డులో గోవాడ వద్ద వారం రోజుల క్రితం చెరకులోడుతో రోడ్డుకు అడ్డంగా పడిపోయిన లారీ వల్ల ఆగిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో ఈ డ్రోన్ సహకారం పోలీసులకు బాగానే ఉపయోగపడినట్టు చెబుతున్నారు. ఇటీవల కాలంలో నేరాల నియంత్రణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా పోలీసుల నియామకం చేపట్టడంతో పాటు, టెక్నాలజీ వినియోగాన్ని క్షేత్రస్థాయిలో కూడా ప్రవేశపెట్టడంతో పోలీసులు మరింత సమర్థంగా పనిచేయడానికి దో?హదపడుతుంది. జిల్లాలో 19 పోలీస్ స్టేషన్లకు ఈ డ్రోన్ల సేవలను అందుబాటులోకి తెచ్చారు. వీటి వలన ఫలితాలు బాగుండడంతో వీటిని మరింత విరివిగా వినియోగించినట్టయితే మెరుగైన ఫలితాలు ఉంటాయని పోలీసు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సంక్రాంతి రద్దీ: చర్లపల్లి-అనకాపల్లి మధ్య మరో 3 ప్రత్యేక రైళ్లు



**అనకాపల్లి, పతాకం న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని చర్లపల్లి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి మధ్య మూడు కొత్త ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఆదివారం వెల్లడించింది. రైల్వే శాఖ తెలిపిన వివరాల ప్రకారం... రైలు నంబర్ 07479 అనకాపల్లి-చర్లపల్లి ప్రత్యేక రైలు జనవరి 18న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 07477 చర్లపల్లి-అనకాపల్లి సర్వీసు జనవరి 19న అర్ధరాత్రి 12:40 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 9 గంటలకు అనకాపల్లికి చేరుకుంటుంది. ఇక మూడో రైలు (07478) జనవరి 19న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30కి చర్లపల్లికి వస్తుంది. ఇప్పటికే సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య 4, హైదరాబాద్-విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ ప్రకటించింది. మొత్తం మీద విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, నరసాపురం వంటి ఏపీలోని కీలక ప్రాంతాలకు 170కి పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరో 130 ప్రత్యేక రైళ్లు ఆంధ్రప్రదేశ్ మీదుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణిస్తాయి. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో సికింద్రాబాద్, చర్లపల్లి, లింగంపల్లి స్టేషన్లలో రైల్వే శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. సికింద్రాబాద్‌లో రోజుకు సగటున 2.20 లక్షల మంది ప్రయాణికులు వస్తారని అంచనా. దీంతో అదనపు టీటీఈలు, ఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. 24 గంటల పాటు పనిచేసే సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనుల కారణంగా పార్కింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు ఉన్న బోయిగూడ ప్రవేశ ద్వారం వద్ద యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్‌ను తాత్కాలికంగా ఎత్తివేసినట్లు అధికారులు తెలిపారు.

# సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ భార్యకే కుచ్చుటోపీ పెట్టిన సైబర్ నేరగాళ్లు..!



**హైదరాబాద్, పతాకం న్యూస్:** ఇటీవల ఓ మాజీ ఐపీఎస్ అధికారి భార్య సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయారన్న వార్త వెలుగులోకి వచ్చింది. అయితే, ఆ మాజీ ఐపీఎస్ అధికారి సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ అని, బాధితురాలు ఆయన భార్య ఊర్మిళ అని తెలియడంతో ఈ ఘటన అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో ఆమె నుంచి సైబర్ కేటుగాళ్లు ఏకంగా రూ.2.58 కోట్లు కాజేశారు. వివరాల్లోకి వెళితే.. ఊర్మిళ వాట్సప్‌కు సైబర్ నేరగాళ్ల నుంచి ఓ మెసేజ్ వచ్చింది. తాము సూచించిన విధంగా స్టాక్స్‌లో పెట్టుబడి పెడితే అతి తక్కువ సమయంలోనే అత్యధిక లాభాలు వస్తాయని నమ్మబలికారు. అనంతరం ఆమెను 'స్టాక్ మార్కెట్ ప్రాఫిట్ గైడ్ ఎక్స్చేంజ్ 20' అనే వాట్సాప్ గ్రూపులో చేర్చారు. ఈ గ్రూప్‌లో దినేష్ సింగ్ అనే వ్యక్తి, తాను చెప్పినట్లు చేస్తే 500 శాతం లాభాలు ఖాయమని, కొన్ని స్క్రీన్‌షాట్లు పంపి నమ్మించాడు. అతనికి సహకరిస్తూ, అదే ముఠాకు చెందిన ప్రియసఖి అనే మహిళ తనకు కూడా లాభాలు వచ్చాయంటూ గ్రూప్‌లో పోస్టులు పెట్టింది. వీరి మాయ మాటలు నమ్మిన ఊర్మిళ, యాపిల్ యాప్ స్టోర్ నుంచి 'వీజఖ×జ్ జవీ' అనే నకిలీ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. అనంతరం డిసెంబర్ 24 నుంచి జనవరి 5 మధ్య కాలంలో పలు దఫాలుగా రూ.2.58 కోట్లను నేరగాళ్లు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశారు. ఇందుకోసం తన వద్ద ఉన్న బంగారంతో పాటు, భర్త లక్ష్మీనారాయణకు చెందిన బంగారాన్ని కూడా ఆమె తాకట్టు పెట్టడం గమనార్హం. యాప్‌లో లాభాలు కనిపిస్తున్నా, డబ్బును వెనక్కి తీసుకునే (విత్‌డ్రా) ఆప్షన్ లేకపోవడంతో తాను మోసపోయానని ఆమె గ్రహించారు. వెంటనే బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు, ఊర్మిళ పంపిన డబ్బును సైబర్ నేరగాళ్లు మ్యూల్ ఖాతాలకు మళ్లించినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఆ ఖాతాలను గుర్తించి, నిందితులను పట్టుకునే పనిలో ఉన్నామని పోలీసులు తెలిపారు.

# కాశీబుగ్గ ఆలయంలో చోరీకి గురైన ఆభరణాలు



**కాశీబుగ్గ, పతాకం న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం రాత్రి దొంగలు పడ్డారు. ఆలయం వెనుక ద్వారం గుండా లోపలికి ప్రవేశించిన దొంగలు.. గర్భగుడిలో స్వామి వారికి అలంకరించిన నగలను ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన ఆభరణాల విలువ సుమారు రూ. 60 లక్షల వరకు ఉంటుందని ఆలయ ధర్మకర్త ముకుంద పండా వెల్లడించారు. దీనిపై కాశీబుగ్గ పోలీసులకు ముకుంద పండా ఫిర్యాదు చేశారు. ఘటనాస్థలాన్ని కాశీబుగ్గ డీఎస్పీ షేక్ సహబాజ్ అహ్మద్, సీఐ రామకృష్ణ పరిశీలించారు. ఏకాదశి సందర్భంగా గతేడాది నవంబర్ 1న ఈ ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఊహించని రీతిలో భక్తులు రావడంతో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరగగా.. తొమ్మిది మంది భక్తులు మరణించారు. ఈ ఘటన నేపథ్యంలో పోలీసుల ఆదేశాల మేరకు దేవాలయంలో దర్శనాలు నిలిపివేశారు. అప్పటి నుంచి ఆలయం మూతపడి ఉంది.

# పాయకరావుపేటలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహణ




**నక్కపల్లి, పతాకం న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నియోజకవర్గ నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో నక్కపల్లి మండలంలోని హోంమంత్రి అనిత నివాసం వద్ద నియోజకవర్గ ముఖ్య నాయకులు సమావేశమై సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై చర్చించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటల నుంచి నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలో ఉన్న హోంమంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

మొదటి బహుమతిగా రూ.25,000, రెండవ బహుమతిగా రూ.15,000, మూడవ బహుమతిగా రూ.10,000 నగదు బహుమతులు ప్రకటించారు. కూచిపూడి, భరతనాట్యం, కోలాటం వంటి సాంప్రదాయ నృత్యాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు 14వ తేదీన బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కేరళ బృందం ప్రత్యేక ప్రదర్శనలు కూడా ఆకట్టుకోనున్నాయని తెలిపారు. బోగి మంటలు, హరిదాసు కీర్తనలు, డుడూ బసవన్నల సందడితో ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కోలాహలంగా మారనుందని నాయకులు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వం చొరవతో నూతన అంగన్వాడీ భవనం ప్రారంభం



**హుకుంపేట, పతాకం న్యూస్:** హుకుంపేట మండలం కొంతిలి గ్రామంలో కూటమి ప్రభుత్వం చొరవతో 20 లక్షలతో నూతన అంగన్వాడీ భవనం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఎంపీ డా. గుమ్మా. తనుజా రాణి,అరకు నియోజకవర్గం శాసనసభ్యులు రేగం. మత్యలింగం, ఉమ్మడి విశాఖ జిల్లా జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ నూతన అంగనవాడి భవనం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఏ ఏం సి డైరెక్టర్ బలిజ. కోటేశ్వరరావు పడాల్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, బీజేపీ మండల అధ్యక్షులు కొట్నాపల్లి ఎంపీటీసీ సాంబే బాలకృష్ణ,హుకుంపేట పి ఏ సి ఎస్ డైరెక్టర్ కొర్రా. సరస్వతి,జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్ పరదాని. సురేష్,తెలుగుదేశం పార్టీ పార్టీ ప్రధాన కార్యదర్శి బొడ్డ. శ్యామ్,కొంతిలి సర్పంచ్ రేగం. రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# మాకవారిపాలెం రావికమతం రోలుగుంట ప్రాంత సరిహద్దుల్లో మెగా డ్రైవ్



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డివిజన్ పరిధిలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,ఐపిఎస్ ఆదేశాల మేరకు,నర్సీపట్నం డి ఎస్ పి పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, మాకవరపాలెం ఎస్.ఐ. పి. దామోదర్ నాయుడు,గొలుగొండ ఎస్.ఐ.పి. రామారావు,జిల్లా స్పెషల్ టీమ్ సిబ్బంది మరియు మాకవరపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. మాకవరపాలెం రావికమతం రోలుగుంట సరిహద్దు ప్రాంతాలలో మెగా డ్రైవ్ నిర్వహించి, డ్రోన్ల సహాయంతో గగనతల సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించి,పోలీస్ బృందాలను ప్రత్యేకంగా విభజించి, పర్యవేక్షణ చేపట్టడం జరిగింది. అలాగే,జీ.నాయుడుపాలెం, తూటిపాల,బుచ్చయ్యపాలెం తదితర పరిసర గ్రామాలలో కూడా డ్రోన్ సర్వే నిర్వహించి,అనుమానాస్పద కదలికలపై నిఘా కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేస్తున్నారు. కోడిపందాలు, గులాట, పేకాట వంటి జూద కార్యకలాపాలు, అలాగే ఇతర ఏవైనా అసాంఘిక మరియు చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనడం చట్టరీత్యా నేరం. ఇలాంటి చర్యల్లో ఎవరైనా పాల్గొన్నట్లు గుర్తిస్తే, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల పై సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే తెలియజేయాలని పోలీస్ అధికారులు కోరారు.

# యూత్ ఐకాన్ స్వామి వివేకానంద: రవికుమార్

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** మహాయోగి, ఆధ్యాత్మిక చింతన ఆవశ్యకతను, భారతీయ, సంస్కృతి సంప్రదాయాలను, ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, వక్త వివేకానంద. స్త్రీకి విద్య అవసరమని ప్రోత్సహించారు. త్యాగము, సేవ, ప్రపంచానికి మార్గదర్శకమని, మన సంస్కృతి అని అన్నారు. క్రోధము వలన మనుషులలో వైషమ్యాలు పెరుగుతాయని, క్రోధమును జయించినవాడే మహాయోగి అన్నారని బిజెపి రాష్ట్ర వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ అన్నారు. యోగులకు ధనము, స్థిరాస్తి, స్థిర నివాసము ఉండదని బిక్షాటనే వారి జీవన విధానం. వివేకానంద మహాయోగి నేటి తరానికే కాక, భావితరాలకి మార్గదర్శకుడు . యువత దేశ సంపదని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడిందని వివేకానందుడి నమ్మకము. యువత విద్యావంతులుగా, క్రీడాకారులుగా, సైంటిస్టులుగా ఉన్నత స్థాయికి రాణించాలన్నది వారి ఆశయం. విద్య సమాజానికి ఉపయోగపడాలనీ, మానవాళి ఎదుగుదలకు, చైతన్యవంతులు చేయుటకు విద్య ఆవశ్యకత కలదని అన్నారు .

# అండర్ 14 కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రదానం



**చోడవరం, పతాకం న్యూస్ :** గత రెండు రోజులుగా ప్రేమ సమాజం వేదికగా సాకేత్ ఫౌండేషన్ మరియు క్రీడాభారతి ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ 14 బాల బాలికల కబడ్డీ పోటీలు హోరా హోరీగా ఉత్సాహభరితంగా జరగగా బాలురు మొదటి నాలుగు స్థానాలలో వరుసుగా నర్వ హైస్కూల్, లక్ష్మీపురం హై స్కూల్, పిఎస్ పేట హై స్కూల్, లక్కవరం హై స్కూల్ విజేతలుగా నిలవగా బాలికల జట్టులలో లక్ష్మీపురం హైస్కూల్ మొదటి స్థానం, మహతి హై స్కూల్ రెండవ స్థానంలో విజయం సాధించాయి విజేతలకు ఆర్క్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన విజయోత్సవ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు చేతుల మీదుగా మరియు ఒలింపియన్ క్రీడభారతి ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు మాణిక్యాలరావు గారు, ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ నాగజ్యోతి గారు, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సాకేత్ ఫౌండేషన్ చేసిన సేవలను కొనియాడుతూ సాకేత్ తల్లిదండ్రులు రాధిక మరియు శ్రీనివాస్ గారికి అతిథులు చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ముఖ్య అతిథి అప్పలరాజు గారు మాట్లాడుతూ సాకేత్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు కొనియాడుతూ క్రీడాభారతి దేశవ్యాప్తంగా క్రీడలను నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో అవగాహన కల్పిస్తూ ఆరోగ్యంతో పాటు ఆటలతో దేశానికి ప్రాతినిధ్యం వహించే గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని తెలియజేశారు. ఒలింపియన్ మాణిక్యాలరావు గారు మాట్లాడుతూ తనలాగే క్రీడలను ప్రేమించడంతోపాటు కటోర సాధన చేసి ఒలింపిక్స్ లో పథకాలు సాధించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో క్రీడా భారతి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు గారు ప్రసాద్ రాజు గారు , ప్రేమ సమాజం అధ్యక్షులు పూసర్ల రామారావు గారు, విశాఖపట్నం ప్రేమ సమాజం సెక్రటరీ మోహన్ రావు గారు, సాకేత్ ఫౌండేషన్ సూర్యప్రకాష్ మాస్టారు, దేవుడు మాస్టారు, కన్నయ్య శెట్టి గారు, సింగర్ విశ్వనాథం గారు, డ్రాయింగ్ మాస్టారు, తెలుగు పండితులు కొండలరావు మాస్టారు, ఈనాడు నాగేశ్వరరావు గారు, వెటర్న్ క్రీడాకారులు ప్రతాప్ మాస్టారు, ముత్యం లక్ష్మీ గారు, సీనియర్ క్రీడాకారుడు నాగేశ్వరరావు గారు,వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రావు గారు, నాగరాజు గారు, చంద్రశేఖర్, మణికంఠ ,దివాకర్, సాకేత్ ఫౌండేషన్ మరియు క్రీడాభారతి ప్రతినిధులు గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ పాల్గొన్నారు.

# రూ. కోటి అభివృద్ధి పనులకు పల్లా శంకుస్థాపన



**పెదగంట్యాడ, పతాకం న్యూస్:** 75 వ వార్డు కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యములో వార్డులో ఉన్న వివిధ ప్రాంతాలలో సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులకు గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒక పక్క ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూనే అభివృద్ధిని కూడా ఎక్కడ ఆపకుండా ముందుకు సాగుతుందన్నారు. ఈ వార్డు కార్పొరేటర్ లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి జీవీఎంసీ పరిధిలో మంచి కార్పొరేటర్ గా గుర్తింపు తెచ్చుకున్నా రని ప్రశంసించారు. కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి మాట్లాడుతూ కోటి రూపాయలతో పెద కోరాడ గ్రామములో రోడ్డు, సీతానగరం పరిసరాలలో పాడైన డ్రైన్ల నిర్మాణం,కండి పిల్లి వీధిలో కాంపౌండ్ వాల్ నిర్మాణం,ముసలినాయుడు పాలెం గ్రామంలో కమ్యూనిటీ హాల్ సీసీ ఫ్లోరింగ్ మరియు టాయిలెట్ల నిర్మాణం, చిన కోరాడ గ్రామములో కమ్యూనిటీ హాల్ సీసీ ఫ్లోరింగ్ మరియు టాయిలెట్ల నిర్మాణం మరియు కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచడం జరుగుతుంది అని తెలియ చేశారు . వార్డు అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేశానని దానికి సహాయంగా ఉన్న మన గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు , అధికారులకు, తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉన్న 75 వ వార్డు ప్రజానీకానికి తన కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమములో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి, గాజువాక నియోజక వర్గ టీడీపీ సమన్వయకర్త మరియు ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, ఇతర కూటమి నాయకులు పులి వెంకట రమణారెడ్డి, నమ్మి అప్పారావు, నంబారు సింహాద్రి,పెద్దాడ సోము నాయుడు, జ్యోతి రెడ్డి, టేకేటి అప్పారావు, అప్పల స్వామి, మొల్లి అప్పారావు,ఊరుకుటి అప్పారావు, శ్రీముసిరి శ్రీనివాస రావు, నాట్ర నాని బాబు, వంశీ,దొమ్మేటి సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచొద్దు

### నియామకాలు చేపట్టాలంటున్న విద్యుత్ ఉద్యోగులు



**అమరావతి, పతాకం న్యూస్:** ఉద్యోగం 60 ఏళ్లకు చాలు, అంతకుమించి వయసు వద్దని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కొత్త వారిని నియమించుకోవడం ద్వారా విద్యుత్ సంస్థలపై ఆర్థిక భారం, ప్రస్తుత ఉద్యోగులకు పనిభారం తగ్గుతుందని వారు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచింది. ఉద్యోగ విరమణ తరువాత వారికివ్వాల్సిన ఆర్థిక బకాయిల నుంచి ప్రభుత్వం తప్పించుకునేందుకు వయసు పెంచిందని ఇప్పటికే ఉద్యోగులు భావిస్తున్నారు. విద్యుత్ కార్పొరేషన్లలోనూ ఇలానే అమలు చేసి ఆర్థిక భారం నుంచి తప్పించుకోవాలని చూస్తోంది. అందులో భాగంగానే వీరికి కూడా ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనికోసం మంత్రివర్గ ఉపసంఘాన్నీ ఏర్పాటు చేసింది. ఈ ఉపసంఘం ఇప్పటికే పలుమార్లు సమావేశమైంది. అయితే 62 ఏళ్ల ఉద్యోగ విరమణ తమకొద్దని విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగులు విద్యుత్ సంస్థల యాజమాన్యాలకు, రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సంస్థల ఉద్యోగులపై పనిభారం ఎక్కువగా ఉంటుంది. 24 గంటలు అందుబాటులో ఉండాలి. వీళ్ల పని ఎప్పుడూ ప్రమాదంతో కూడుకున్నది. ఇతర శాఖలతో పోలిస్తే శారీరకంగా కఠినమైన పనులు చేయాల్సి ఉంటుంది. విద్యుదుత్పత్తి కేంద్రాల్లో పనిచేసే ఉద్యోగులు బాయిలర్ నిర్వహణ, ఇతర కీలక పనులు చేయాలి. ట్రాన్స్‌కోలో చేసేవారు లైన్ల నిర్వహణ వంటి పనులు, డిస్కమ్‌లలో పనిచేసే ఉద్యోగులు తుపానులు వంటి విపత్కర పరిస్థితుల్లోనూ పోల్స్ వంటివి ఎక్కి పనిచేయాల్సిందే. ఏళ్ల తరబడి పనిచేయడం వల్ల ఇలాంటి పనులు 60 ఏళ్లు దాటిన తరువాత కూడా చేసేందుకు శరీరం సహకరించదు. రానున్న రెండేళ్లలో ఉద్యోగ విరమణకు అర్హులైన ఉద్యోగుల్లో 90 శాతం ఇలాంటి పనులు చేసేవారే ఉన్నారని, కావున ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచొద్దని వారు కోరుతున్నారు. ఈ విషయమై ఎపిఎస్ఇబి ఇఇ అసోసియేషన్, ఎపిఎస్ఇబి ఎఇఇ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే పలుమార్లు లేఖలు రాశాయి. విద్యుత్ సంస్థల్లో సుమారు ఏడేళ్ల నుంచి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ (ఎఇఇ) నియామకాలు లేవు. మొత్తం 7,500 మంజూరైన పోస్టులుంటే ప్రస్తుతం సుమారు 5,800 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. సుమారు 1,700 పోస్టుల వరకు ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులను భర్తీ చేయాలని ఇప్పటికే ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థల యాజమాన్యాలను కోరుతున్నాయి. నియామకానికి సంబంధించిన ఫైల్ ఇంధనశాఖ నుంచి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లింది. ముఖ్యమంత్రి అనుమతి రాగానే నియామక ప్రక్రియ చేపడతామని ఇంధనశాఖ.. సంఘాలకు తెలిపింది. సుమారు ఏడాది నుంచి ఇదే మాట చెబుతున్నారని, నియామకం మాత్రం చేపట్టడం లేదని, మరోపక్క పనిభారం పెరుగుతోందని సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

## వీఆర్వోల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**అనకాపల్లి, పతాకం న్యూస్:** విజయవాడలో ఫిబ్రవరి ఐదో తేదీన జరిగే ఏపీజేఏసీ అమరావతి మహాజన సభలో వీఆర్వోల పలు ముఖ్యమైన సమస్యలపై చర్చించి, వాటి సాధన కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయకుమార్ చెప్పారు. స్థానిక ఎస్ఆర్ శంకరన్ భవనంలో వీఆర్వోల సంఘం వ్యవస్థాపకులు ఈర్లె శ్రీరామ్మూర్తి అధ్యక్షతన జరిగిన వీఆర్వోల సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం బకాయి పడిన నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, కొత్త పీఆర్సీని వెంటనే ఏర్పాటు చేయాలని, వీఆర్వోలకు రావాల్సిన రూ.40 వేల కోట్లను తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయాల్లోని వీఆర్వోలు తహశీల్దార్ కార్యాలయాల్లో కూడా పనిచేయాల్సి రావడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈర్లె శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ, వీఆర్వోలపై పనిభారం పెరిగిందని, దీనిని తగ్గించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.అనుపమ మాట్లాడుతూ, సచివాలయాల్లో మౌలిక సదుపాయాలు లేక వీఆర్వోలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం జిల్లా గౌరవాధ్యక్షునిగా ఈర్లె శ్రీరామ్మూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, శంకరరావు, సాంబశివరావు, జిల్లా అధ్యక్షుడు అమిరపు శశిధర్, చిన్నంనాయుడు, ఆషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వసతుల కల్పనే లక్ష్యం

**సాలూరు, పతాకం న్యూస్:** విద్యా ర్థుల చదువు, వారి సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పట్టణంలో రామాకాలనీలో ఎంఈవో కార్యాలయం నిర్మాణానికి ఆమె భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా విధానంలో ఎన్నడూలేని విధంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. అన్ని నియోజక వర్గాల్లో ఎంఈవో కార్యాలయాలను మంజూరు చేశారన్నారు. ఇప్పటికే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనేక నూతన సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చార న్నారు. ఫఅనంతరం పట్టణంలో సుమారు రూ.2 కోట్లతో నిర్మించిన 26వ వార్డు వెంకటేశ్వర కాలనీ, బంగారమ్మపేట, నాయుడువీధి, గూడెపువీధి, బంగారమ్మకాలనీల్లో పైలట్ వాటర్ స్కీంలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంలో పైలట్ వాటర్ స్కీంలను ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా ఈ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందన్నారు. అందుకే మహిళల సంక్షేమం కోసం పెద్దమొత్తంలో నిధులను వెచ్చిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, బోను గంగరాజు, పెద్దింటి శ్రీరాములు తదితరలు పాల్గొన్నారు.

# టోల్ గేట్స్ వద్ద విపరీతమైన రద్దీ..



**అమరావతి, పతాకం న్యూస్:** సంక్రాంతికి రాష్ట్ర ప్రజలు సొంతూళ్లకు ప్రయాణం కావడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. హైదరాబాద్ నుంచి పల్లెటూర్లకు వాహనాలు ఒకదాని వెనక ఒకటి బారులు తీరాయి. వాహనల రద్దీతో ప్రయాణానికి సాధారణం కంటే ఎక్కువ సమయం పడుతోంది. ప్రయాణాలు సాఫీగా సాగేలా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు.

పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఉదయం నుంచి రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ఏపీ వైపుకి వెళ్లే వాహనాలు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఎక్కువ టోల్ బూత్‌లను ఓపెన్ చేశారు. రద్దీ కారణంగా కార్లు, ఇతర వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. 70వేల వాహనాలు ఏపీ వైపు వెళ్లాయని పంతంగి టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఇవాళ మరింత రద్దీ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది భోగికి ముందు రోజు పంతంగి టోల్ ప్లాజా మీదుగా సుమారు 80 వేల పైచిలుకు, అంతకుముందు రోజూ 70 వేలకు పైగా వాహనాలు వెళ్లాయి. ఈసారి కూడా అదే స్థాయిలో వాహనాలు వెళ్లే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా జాతీయ ప్రాధికార సంస్థ ముందస్తు చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లో నివాసం ఉండే వారంతా సొంతూళ్ల బాట పట్టారు. దీంతో నిన్న సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ వాహనాల రద్దీ మొదలైంది. తెలంగాణ నుంచి ఏపీకి సుమారు 60 వేల వాహనాలు వెళ్లాయని టోల్ ప్లాజా సిబ్బంది వెల్లడించారు.

ముఖ్యంగా టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరినప్పుడు సిబ్బంది వాహనాల వద్దకు వచ్చి ఫాస్టాగ్‌ను స్కాన్ చేసేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి టోల్ ప్లాజా వద్ద ఒక స్టిక్ మిషన్, నాలుగు హ్యాండ్ మిషన్లు అందుబాటులో ఉంచారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి మొత్తం 273 కిలోమీటర్లు మేర ఉంటుంది. చౌటుప్పల్ శివారు పంతంగి, కేతేపల్లి వద్ద కొర్లపహాడ్, ఏపీలోని చిల్లకల్లు వద్ద టోల్ ప్లాజాలున్నాయి. మూడు టోల్ ప్లాజాల వద్ద పెట్రోలింగ్ వాహనం, క్రేన్, అంబులెన్సును ఏర్పాటు చేశారు. ప్రతి 30 కిలో మీటర్లకు ఒక క్రేన్, పెట్రోలింగ్ వాహనం, అంబులెన్సు 60 కిలోమీటర్లకు ఒక టోయింగ్ వెహికిల్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణం సాఫీగా సాగేలా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 24 గంటలూ వాహనాల రద్దీని క్రమబద్ధీకరిస్తున్నారు. సంక్రాంతి పండగ, వరుస సెలవుల నేపథ్యంలో కృష్ణాజిల్లాలో ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీ భారీగా పెరిగింది. వాహనాలను నియంత్రించలేక టోల్ గేట్, పోలీసులకు ఇబ్బంది తప్పడం లేదు. ఉదయం 5 గంటల నుంచి దాదాపు 10,000 వాహనాలు అధికంగా పెరిగినట్లు పోలీసులు ఈ సందర్భంగా వెల్లడించారు.

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద సంక్రాంతి సెలవుల నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రాకపోకలు పెరిగాయి. భారీగా వాహనాలు వచ్చినప్పటికీ ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. టోల్ ప్లాజా పరిసరాల్లో పోలీసులు నిరంతరం పర్యవేక్షణతో ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా నియంత్రిస్తున్నారు. ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా అధికారులు భద్రతా ఏర్పాట్లను చేశారు. చిల్లకల్లు టోల్ గేట్ వద్ద ప్రశాంత వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచి ఉదయం 11 గంటల వరకు చిలకల్లు టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్ నుంచి ఆంధ్రా ప్రాంతానికి మొత్తం 13,567 వాహనాలు వెళ్లాయి.

# నత్తనడకన 'ధాన్యం కొనుగోళ్లు'



**దర్శి, పతాకం న్యూస్:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఏర్పా టుచేసిన కొనుగోలు కేంద్రాలు నామమాత్రం గా పనిచేస్తున్నాయి. సివిల్ సప్లయిస్ అధి కారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. ఇప్పటివరకు అధికారుల లెక్కల ప్రకారం సాగుచేసిన వరి విస్తీర్ణంలో పది శాతం కూడా కొనుగోలు చేయలేదు. ఇదే అదునుగా ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను దోచుకుంటున్నారు. కేంద్రాల వద్ద సక్రమంగా కొనుగోళ్లు జరక్కపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తు న్నారు. దీంతో బస్తాకు రూ.400 చొప్పున నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సక్రమంగా సేకరించకపోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. జిల్లా మొత్తంగా ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల ద్వారా 8,600 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. దర్శి నియోజకవర్గంలో 4,500 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. దర్శి నియోజకవర్గంలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 20వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కేవలం రెండువేల ఎకరాల్లో పండిన పంటను మాత్రమే సేకరించారు. అధికశాతం మంది రైతులు ఇప్పటికే ప్రైవేటు వ్యాపారులకు విక్రయించుకున్నారు. ఇప్పటికైనా కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించకుంటే మిగిలిన రైతులు కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొంటాయి. ప్రైవేటు వ్యాపారులు రైతులను దగా చేస్తున్నారు. 75 కేజీల ధాన్యం బస్తాను కేవలం రూ.1,400 కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాకముందు కూడా ఇదేవిధంగా వ్యవహరించారు. ఆ తర్వాత రైతులు అటువైపు వెళ్తుండటంతో వ్యాపారులు కొంతమేర ధర పెంచి రూ.1500 వరకూ ఇచ్చారు. కొద్దిరోజుల తర్వాత కొనుగోలు కేంద్రాలు మొక్కుబడిగా పనిచేస్తుండటంతో ఈవిషయాన్ని గుర్తించిన ప్రైవేటు వ్యాపారులు మళ్లీ ధరలు తగ్గించి 75 కేజీల బస్తాను రూ.1400కు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకుంటే గ్రేడ్-1 రకం 75 కేజీల బస్తాకు రూ.1,792, సాధారణ రకానికి రూ.1,777 ధర లభిస్తుంది. అక్కడ అధికశాతం మంది రైతులకు అవకాశం లభించకపోవటంతో ప్రైవేటు వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోంది. కొనుగోలు కేద్రాలకు ప్రభుత్వం సంమృద్ధిగా నిధులు విడుదల చేసినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంతో రైతులు నష్టపోతున్నారు. కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే నగదు జమవుతోంది. అయినప్పటికీ కేంద్రాల్లో కొనుగోళ్లు సక్రమంగా జరక్కపోవడంతో రైతులకు న్యాయం జరగడం లేదు. ఉన్నతాధికారులు ఈవిషయాన్ని గుర్తించి కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకొని పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# నెమ్మదిగా సాగుతున్న అంతర్రాష్ట్ర రహదారి పనులు



**సీలేరు, పతాకం న్యూస్:** జీకేవీధి నుంచి సీలేరు మీదుగా చేపడుతున్న పాలగెడ్డ అంతర్రాష్ట్ర రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. జీకేవీధి నుంచి సీలేరు మీదుగా పాలగెడ్డ అంతర్రాష్ట్ర రహదారి మీదుగా నిత్యం ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి గత ఏడాది భారీ తుఫాన్ ప్రభావంతో జీకేవీధి నుంచి సీలేరు మధ్యలో రహదారిపై ఎక్కడికక్కడ కొండచరియలు జారిపడి గోతులమయమైంది. ఈ రహదారిలో ప్రయాణించే ఆర్టీసీ బస్సులు, లారీలు, కార్లు, ఇతర వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో కూటమి ప్రభుత్వం రూ.8.7 కోట్లు గత ఏడాది కేటాయించినప్పటికీ ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా టెండర్ల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరిగింది. ఆ తరువాత పనులు ప్రారంభించినా నత్తనడకన సాగుతున్నాయి. ఆర్వీనగర్ నుంచి నూతిబంద వరకు ఒక రీచ్‌గా, రెయిన్‌గేజ్ నుంచి ధారాలమ్మ ఆలయం వరకు రెండో రీచ్‌గా, మూడవ రీచ్‌గా సీలేరు నుంచి పాలగెడ్డ వరకు 13 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. అయితే గత నాలుగు నెలల క్రితమే రీచ్ వన్‌లో పనులను ప్రారంభించినప్పటికీ మధ్యలోనే నిలిపివేశారు. డిసెంబరు నెలాఖరు నుంచి మళ్లీ పనులను ప్రారంభించినప్పటికీ వేగవంతంగా నిర్వహించడం లేదని, లంకపాకల నుంచి జీకేవీధి మధ్యలో ఎక్కడికక్కడ మెటల్ వేసి రోలర్‌తో రోలింగ్ చేయకుండా వదిలేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులు స్పందించి ఈ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

# నిద్రలో చెమటలు పడుతున్నాయా? నిపుణులు ఏం చెబుతున్నారంటే..



వ్యాయామం, పని ఎక్కువ చేసినా, వేడి ప్రదేశాల్లో ఉన్నా చెమటలు పట్టడం సర్వ సాధారణం. కానీ, కొంతమందికి మాత్రం వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ రాత్రుళ్లు నిద్రలో విపరీతంగా చెమటలు పడుతుంటాయి. ఇది చిన్న సమస్యే కదా అని చాలామంది ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ, ఒక్కోసారి ఇది వివిధ ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమస్య తీవ్ర రూపం దాల్చకముందే మేల్కొని డాక్టర్లును సంప్రదించడం మేలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఎలాంటి ఆరోగ్య సమస్యల కారణంగా నిద్రలో చెమటలు పడతాయో ఇప్పుడు తెలుసుకుందాం! థైరాయిడ్ గ్రంథి జీవక్రియలతో పాటు ఇతర శారీరక విధులు నిర్వర్తించడంలో సమర్థంగా పని చేస్తుందంటున్నారు నిపుణులు. అయితే, ఇది అత్యంత చురుగ్గా మారినప్పుడు హైపర్ థైరాయిడిజం బారిన పడతామని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా, శరీరం వేడికి తట్టుకోలేక నిద్రలో చెమటలు పడుతుంటాయని తెలియజేస్తున్నారు. హైపర్ థైరాయిడిజం కారణంగా నిద్రలో చెమటలు పడతాయని అధ్యయనం పేర్కొంది. కొంతమంది ఉన్నట్లుండి ఒక్కోసారి ఒత్తిడి, ఆందోళన చెందుతుంటారు. వీటి ప్రభావం మెదడు, శరీరంపై పడుతుందని నిపుణులు చెబుతున్నారు. నిద్రలో చెమటలు పట్టడానికి ఇదీ ఓ కారణం కావచ్చంటున్నారు. కొన్ని రకాల మానసిక సమస్యలు ఉన్నప్పుడు మనసులో ఒక రకమైన ఆందోళన మొదలవుతుందంటున్నారు నిపుణులు. ఇది నిద్రలో చెమటలు పట్టేలా చేస్తుందంటున్నారు. 40 దాటిన మహిళల్లో రాత్రుళ్లు నిద్రలో చెమటలు పడుతున్నాయంటే, వారు మెనోపాజ్‌కు చేరువవుతున్నారని సంకేతంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని యాంటి డిప్రెసెంట్స్, డయాబెటిస్ మందులు, స్టెరాయిడ్స్, ఎసిటమైనోఫెన్, ఆస్పిరిన్, అధిక రక్తపోటు మందులు వాడడం వల్ల కూడా నిద్రలో చెమటలు పడతాయని ఎశ్రీవజవశ్రీఖఅస-ఎశ్రీఱఅఱష అధ్యయనం పేర్కొంది. రాత్రుళ్లు చెమటలు రావడానికి టీబీ, హెచ్ఐవీ, లుకేమియా వంటి సమస్యలు కూడా కారణం కావొచ్చంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఈ వ్యాధులు ఉన్నప్పుడు ఉన్నట్టుండి శరీరంలో ఉష్ణోగ్రత పెరిగిపోతుందని, అది రాత్రిపూట చెమటకు దారి తీస్తుందని పేర్కొంటున్నారు. రాత్రి పూట నిద్రలో చెమటలు పట్టడమనేది తరచూ తలెత్తినా, దీంతో అసౌకర్యంగా అనిపించినా ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలంటున్నారు నిపుణులు. తద్వారా సమస్యేంటో తెలుసుకొని, తగిన చికిత్స తీసుకోవాలని చెబుతున్నారు. దీంతో పాటు కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందచ్చని సూచిస్తున్నారు.

మెనోపాజ్‌కు దగ్గరవుతున్న, మెనోపాజ్‌లో దశలో ఉన్న మహిళలు జీవనశైలి, ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేసుకోవాలని.. మసాలా, కారం వంటి వాటికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. బరువును నియంత్రణలో ఉంచుకోవడం వల్ల కూడా రాత్రుళ్లు చెమట సమస్యను తగ్గించుకోవచ్చని అంటున్నారు. ఇందుకోసం డాక్టర్ల సలహా మేరకు పోషకాహారం తీసుకుంటూనే, వ్యాయామాలు చేయడం ముఖ్యమని సూచిస్తున్నారు. కెఫెన్ ఎక్కువగా ఉండేవి, మసాలాలు, చెడు కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు, చాక్లెట్ వంటి వాటిని ఎంత దూరం పెడితే అంత మంచిదని అంటున్నారు.

పడుకునే ముందు ఆల్కహాల్, కెఫెన్, కారంగా ఉండే ఆహారాలను పరిమితం చేయండి, ఎందుకంటే అవి శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయి, రాత్రి చెమటలకు దారితీస్తాయని అధ్యయనం పేర్కొంది. కొన్ని రకాల మందుల వల్ల ఈ సమస్య ఎదురవుతోందని గుర్తిస్తే, వాటికి ప్రత్యామ్నాయంగా ఇతర మందులేవైనా వాడచ్చేమో డాక్టర్‌ను అడిగి సలహా తీసుకోవడం మేలని సలహా ఇస్తున్నారు. మానసిక ఒత్తిళ్లు, ఆందోళనల్ని తగ్గించుకునేందుకు నచ్చిన పుస్తకం చదవడం, పనులు చేయడం, ఆహారంలో అవసరమైన మార్పులు చేసుకోవడం మంచిదంటున్నారు.

# టాన్‌తో ఇబ్బంది పడుతున్నారా?



టాన్ కారణంగా ముఖం అందవిహీనంగా మారుతుంది. టాన్ వదిలించుకోవడానికి, ముఖాన్ని ప్రకాశవంతంగా మార్చుకోవడానికి అమ్మాయిలు.. ఏవేవో క్రీమ్‌లు వాడుతూ ఉంటారు, ఫేషియల్స్, స్కిన్ ట్రీట్మెంట్స్ చేయించుకుంటూ ఉంటారు. కొన్ని ప్రభావవంతమైన చిట్కాలతో ఇంట్లోనే మీ ముఖం, చేతులపై ఉన్న టాన్ చిటికెలో తొలగించుకోవచ్చు. ఆ న్యాచురల్ టిప్స్ ఏమిటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

నిమ్మరసం న్యాచురల్ బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. నిమ్మరసంతో మీ చర్మాన్ని తిరిగి కాంతివంతంగా మార్చుకోవచ్చు. టాన్ ఉన్న ప్రాంతాలో నిమ్మరసాన్ని డైరెక్ట్‌గా అప్లై చేయండి. దీన్ని 10 - 15 నిమిషాలపాటు ఆరనిచ్చి.. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. టాన్ తొలగుతుంది.

మీ చర్మంపై పేరుకున్న టాన్ తొలగించడానికి టమాటా రసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. టమాటాలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇది మెలనిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. టమాటా చర్మం రంధ్రాల్లో పేరుకున్న వ్యర్థాలను తొలగిస్తుంది. మీరు టాన్‌తో బాధపడుతుంటే.. ఒక టేబుల్ స్పూన్ టమాటా రసంలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి అప్లై చేయండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోండి.

కలబందలోని హీలింగ్ గుణాలు టాన్‌ను తొలగించి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. మీ చర్మంపై టాన్ పేరుకుంటే.. కలబంద గుజ్జును ఆ ప్రాంతంపై అప్లై చేయండి. దీన్ని 30 నిమిషాలపాటు ఆరనిచ్చి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోండి. మంచి రిజల్ట్ కోసం.. వారానికి రెండుసార్లు కలబంద గుజ్జు అప్లై చేయండి.

పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది సహజమైన ఎక్స్‌ఫోలియంట్‌గా పనిచేస్తుంది. మృతకణాలను తొలగించడంలో సహాయపడుతుంది. టాన్ తొలగించడానికి.. ఒక టేబుల్ స్పూన్ పెరుగులో, తేనె మిక్స్ చేసి ఆ ప్రాంతాల్లో అప్లై చేయండి. దీన్ని 20 నిమిషాలపాటు అరనిచ్చి.. గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు అప్లై చేస్తే.. టాన్ తొలగి.. కాంతివంతమైన చర్మాన్ని పొందవచ్చు.

బొప్పాయిలో ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి టాన్‌ను తొలగించి మీ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి సహాయపడతాయి. బొప్పాయి గుజ్జును టాన్ ఉన్న ఏరియాపై అప్లై చేసి.. 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. మంచి రిజల్ట్ కోసం వారానికి రెండు సార్లు రిపీట్ చేయండి.

కీరాలో అధిక మొత్తంలో నీరు ఉంటుంది, ఇది చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. కీరా టాన్‌ను తొలగించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. టాన్‌ను తొలగించడానికి, కీరా గుజ్జు.. ప్రభావిత ప్రాంతాలకు అప్లై చేయండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోండి. ఇలా తరచుగా చేస్తే.. టాన్ తొలగుతుంది.

# మౌలిక వసతుల ప్రాజెక్టులకు పీఎఫ్ నిధులు

## పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యోచన




**అమరావతి, పతాకం న్యూస్:** ఉద్యోగులు, కార్మికులు తమ భవిష్యత్తు భద్రత కోసం దాచుకునే ప్రావిడెండ్ ఫండ్ (పిఎఫ్)ను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగించే యోచన చేస్తోంది. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) నిధులను మౌలిక వసతుల రంగంలోని ప్రాజెక్టులకు మళ్ళించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఒక ఆంగ్ల పత్రికతో మాట్లాడిన పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అధారిటీ (పిఎఫ్ఆర్‌డిఎ) ఛైర్మన్ శివసుబ్రమణియ్యన్ రామన్ ఈ విషయాన్ని ధృవీకరించారు. పిఎఫ్ నిధులను ప్రత్యక్షంగా ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు అందించే యోచన చేస్తున్నట్లు చెప్పారు. ఖాతాదారులకు దీర్ఘకాలికంగా మెరుగైన రాబడులను అందించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ నిర్ణయం వల్ల దేశంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల రంగానికి దీర్ఘకాలిక నిధులు అందుబాటులోకి వస్తాయని, ప్రాజెక్టులకు బ్యాంకులు ఇచ్చే రుణాలకు అదనపు తోడ్పాటు అవుతుందని ఆయన అన్నారు. దీంతో పిఎఫ్‌లోని దాదాపు రూ.16 లక్షల కోట్ల సొమ్ముపై కార్పొరేట్ల దృష్టి పడిందన్న అభిప్రాయం పరిశీలకుల్లో వ్యక్తమవుతోంది.

రహదారులు, ఓడరేవులు, విమానశ్రయాలు, విద్యుత్, స్మార్ట్‌సిటీలు, పట్టణ సదుపాయాలు తదితర ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల కిందకి వస్తాయి. ప్రస్తుతం ఈ రంగంలో అదాని గ్రూపు భారీ ఆధిపత్యాన్ని కలిగి ఉంది. రహదారులు, ఓడరేవులు, విమానాశ్రయాల్లో ఆ సంస్థ అత్యంత కీలక ప్రాజెక్టులను కలిగి ఉంది. ప్రభుత్వ నిర్ణయంతో ఇతర కార్పొరేట్ సంస్థలకు కూడా కొంత మేర ఉపయోగం కలిగినప్పటికీ, అదాని సంస్థలకే పెద్ద ఎత్తున లబ్ధి కలుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో అదానీ కోసమే ప్రభుత్వం ఈ కసరత్తు చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వ బాండ్ల ద్వారా వచ్చే రాబడి తక్కువగా ఉండటం, స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి నెలకొనడం వల్ల మౌలిక వసతుల రంగ ప్రాజెక్టుల్లో దీర్ఘకాలికంగా కనీసం 10 శాతం సగటు రాబడిని అంచనా వేస్తోన్నామని రామన్ తెలిపారు. ప్రాథమికంగా బ్యాంకులతో కలిసి ఉమ్మడిగా నౌకాశ్రయాలు వంటి పెద్ద ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం ద్వారా ఈ ప్రక్రియను ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం.

ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో ప్రత్యక్షంగా నిధులు పెట్టడం ద్వారా అవి దివాలా తీస్తే పెన్షన్‌దారుల సొమ్ముకు గ్యారటీలేని పరిస్థితి ఏర్పడుతుంది. దేశంలో ఐఎల్అండ్ఎఫ్ఎస్ కంపెనీ రూ.91వేల కోట్ల అప్పులతో దివాలా తీసిన విషయం తెలిసిందే. ఐవిఆర్‌సిఎల్, ల్యాంకోఇన్‌ఫ్రాటెక్, అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, జెపి ఇన్‌ఫ్రాటెక్ తదితర కంపెనీలు మౌలిక వసతుల ఏర్పాటు పేరుతో బ్యాంక్‌ల నుంచి తీసుకున్న వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి ఆ తర్వాత బోర్డులు తిప్పేసిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో ప్రత్యక్ష పెట్టుబడులపై పిఎఫ్ఆర్‌డిఎ విధానాలు ఎలా ఉండబోతోన్నాయో వేచి చూడాలి..!.

## పాడేరులో రద్దీగా వస్త్ర, కిరాణా దుకాణాలు



**పాడేరు, పతాకం న్యూస్:** జిల్లా కేంద్రం పాడేరులో సంక్రాంతి సందడి నెలకొంది. జిల్లాలోని అన్ని మండలాల నుంచి గిరిజనులు పాడేరు వచ్చి దుస్తులు, కిరాణా సరుకులు, ఇతర సామగ్రి కొనుగోలు చేస్తున్నారు. దీంతో పాడేరులోని అన్ని దుకాణాలు రద్దీగా మారాయి. అల్లూరి జిల్లాలో సంక్రాంతి పండుగను నెల రోజులు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో పండగకు అవసరమయ్యే వస్తు సామగ్రి, నూతన వస్త్రాలు కొనుగోలుకు పాడేరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతో పాటు హుకుంపేట, జి.మాడుగుల, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు చెందిన వారు పట్టణానికి వచ్చి కొనుగోలు చేస్తుంటారు. సెలవులకు స్వగ్రామాలకు వచ్చే పిల్లలను పాడేరుకు తీసుకువచ్చి వస్త్రాలు, పాదరక్షలు, బాలికలకు ఆభరణాలు కొనుగోలు చేస్తుండడంతో పాడేరు పట్టణంలోని షాపులు రద్దీగా మారాయి. ముంచంగిపుట్టులో జరిగిన వారపు సంత పండగ శోభను సంతరించుకుంది. రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా సంతలో విపరీతమైన రద్దీ కనిపించింది. చుట్టుపక్కల గిరిజన గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలిరావడంతో సంత ప్రాంగణం కిటకిటలాడింది. పండుగకు కావలసిన సరుకులు, కొత్త దుస్తులు, పిండి వంటల సామగ్రి కొనుగోలు చేయడానికి గిరిజనులు ఆసక్తి చూపారు. వ్యాపార లావాదేవీలు జోరుగా సాగడంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.

## చోడవరం అన్న క్యాంటీన్‌కు స్లాబ్ సిద్ధం



**చోడవరం, పతాకం న్యూస్ :**అన్నా క్యాంటీన్ స్లాబ్ వేయడానికి కొబ్బరికాయ కొట్టి చోడవరం ఎమ్మెల్యే కెఎస్ ఎన్ ఎస్ రాజు ప్రారంభించారు జగన్మోహన్ రెడ్డి కాలనీ లోకి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు వీరితో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ క్రికెట్‌లో రెండో అత్యధిక పరుగుల వీరుడిగా కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన ఘనత అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి దూసుకెళ్లాడు. ఈ క్రమంలో శ్రీలంక దిగ్గజ ఆటగాడు కుమార సంగక్కరను అధిగమించాడు. ఈ జాబితాలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ మాత్రమే కోహ్లీ కన్నా ముందున్నాడు.

వడోదరలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో కోహ్లీ ఈ మైలురాయిని అందుకున్నాడు. మ్యాచ్‌లో భాగంగా 20వ ఓవర్ ఐదో బంతికి తన 42వ పరుగు పూర్తి చేసినప్పుడు, సంగక్కర పేరిట ఉన్న 28,016 పరుగుల రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. సంగక్కర 594 మ్యాచ్‌లలో ఈ పరుగులు సాధించగా, కోహ్లీ మరింత వేగంగా ఈ ఘనతను చేరుకున్నాడు.

ఇదే మ్యాచ్‌లో కోహ్లీ మరో రికార్డును కూడా సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా 28,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు. కోహ్లీ కేవలం 624 ఇన్నింగ్స్‌లలోనే ఈ మార్కును చేరుకోగా, గతంలో ఈ రికార్డు సచిన్ (644 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉండేది. ఈ మ్యాచ్‌కు ముందు 28,000 పరుగులకు 25 పరుగుల దూరంలో ఉన్న కోహ్లీ, 13వ ఓవర్లో బౌండరీతో ఆ మైలురాయిని దాటాడు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగుల రికార్డు 34,357 పరుగులతో సచిన్ టెండూల్కర్ పేరు మీదే అగ్రస్థానంలో ఉంది.

## తొలివన్డేలో న్యూజిలాండ్‌పై భారత్ ఘనవిజయం



వడోదర ఏకపక్షం అనుకుంటే.. ఆఖరు వరకు ఉత్కంఠరేపింది. 301 పరుగుల ఛేదనలో విరాట్ కోహ్లి (93), శుభ్‌మన్ గిల్ (56) రాణించటంతో భారత్ గెలుపు లాంఛనమే అనిపించింది. శ్రేయస్ అయ్యర్ (49), విరాట్ కోహ్లి స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరగా.. భారత్ ఒత్తిడిలో పడింది. ఆఖర్లో కెఎల్ రాహుల్ (29 నాటౌట్) సమయోచిత ఇన్నింగ్స్‌తో భారత్‌ను గెలుపు తీరాలకు చేర్చాడు. తొలి వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యం సాధించింది.

విరాట్ కోహ్లి (93, 91 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి ఛేదనలో చెలరేగాడు. భీకర ఫామ్‌లో ఉన్న కోహ్లి మరో సెంచరీ సాధించేలా కనిపించినా.. మైలురాయికి ఏడు పరుగుల దూరంలో ఆగిపోయాడు. విరాట్ కోహ్లికి తోడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (56, 71 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (49, 47 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌లు) రాణించారు. దీంతో న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెఎల్ రాహుల్ (29 నాటౌట్, 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) మెరిశాడు. అంతకుముందు న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 300 పరుగులు చేసింది. డార్లీ మిచెల్ (84, 71 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), డెవాన్ కాన్వే (56, 67 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), హెన్రీ నికోల్స్ (62, 69 బంతుల్లో 8 ఫోర్లు) అర్థ సెంచరీలు సాధించారు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ (2/40), హర్షిత్ రానా (2/65), ప్రసిద్ కృష్ణ (2/60) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఛేదనలో చెలరేగిన విరాట్ కోహ్లి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. భారత్, న్యూజిలాండ్ రెండో వన్డే బుధవారం రాజ్‌కోట్‌లో జరుగుతుంది.

దక్షిణాఫ్రికాపై రెండు సెంచరీలు, ఓ అజేయ ఫిఫ్టీ సాధించిన విరాటన కోహ్లి.. అదే జోరు న్యూజిలాండ్‌పై కొనసాగించాడు. న్యూజిలాండ్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న కోహ్లి.. మరో సెంచరీ సాధించేలా కనిపించాడు. ఆరు ఫోర్లతో 44 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన కోహ్లా ఆతిథ్య జట్టును గెలుపు దిశగా నడిపించాడు. కోహ్లికి వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (49), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (56) చక్కటి సహకారం అందించారు. విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్ రెండో వికెట్‌కు 118 పరుగులు జోడించగా మూడో వికెట్‌కు కోహ్లి, శ్రేయస్ అయ్యర్‌లు 77 పరుగులు జత చేశారు. కోహ్లి క్రీజులో ఉండగా న్యూజిలాండ్‌కు మ్యాచ్‌పై ఎటువంటి ఆశలు లేవు. కానీ అతడు నిష్క్రమించగానే కివీస్ రేసులోకి వచ్చింది. శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా (4)లను సైతం సాగనంపిన కివీస్ బౌలర్లు.. భారత్‌ను ఒత్తిడిలో పడేశారు. కెఎల్ రాహుల్ (29 నాటౌట్), హర్షిత్ రానా (29) ఈ సమయంలో కీలక భాగస్వామ్యం నమోదు చేశారు. వాషింగ్టన్ సుందర్ (7 నాటౌట్) తోడుగా కెఎల్ రాహుల్ లాంఛనం ముగించాడు. ఇన్నింగ్స్ 49వ ఓవర్లో వరుసగా రెండు బౌండరీలు, ఓ సిక్సర్‌తో భారత్‌కు మరో 6 బంతులు ఉండగానే విజయాన్ని అందించాడు. ఓపెనర్లు రోహిత్ శర్మ (26, 29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), శుభ్‌మన్ గిల్ తొలి వికెట్‌కు 39 పరుగులే జోడించారు. అయినా, కోహ్లి మేనియాతో భారత్ మెరుపు విజయం అందుకుంది. న్యూజిలాండ్ పేసర్ కైల్ జెమీసన్ (4/41) నాలుగు వికెట్లు పడగొట్టాడు. న్యూజిలాండ్‌కు ఓపెనర్లు డెవాన్ కాన్వే (56), హెన్రీ నికోల్స్ (62) అదిరే ఆరంభం అందించారు. అర్థ సెంచరీలు సాధించిన ఓపెనర్లు తొలి వికెట్‌కు 117 పరుగులు జోడించారు. పేసర్ హర్షిత్ రానా వరుస ఓవర్లలో ఓపెనర్లను సాగనంపటంతో కివీస్ దూకుడుకు కళ్లెం పడింది. మిడిల్ ఆర్డర్‌లో విల్ యంగ్ (12), గ్లెన్ ఫిలిప్స్ (12) విఫలమైనా డార్లీ మిచెల్ (84) అర్థ సెంచరీతో మెరిశాడు. లోయర్ ఆర్డర్‌లో క్రిస్టియన్ క్లార్క్ (24 నాటౌట్, 17 బంతుల్లో 3 ఫోర్లు), మిచెల్ హే (18), మైకల్ బ్రాస్‌వెల్ (16) మెరిశారు. ఫలితంగా ఆ జట్టు 50 ఓవర్లలో 8 వికెట్లకు 300 పరుగులు చేసింది.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ : 300/8 (డార్లీ మిచెల్ 84, హెన్రీ నికోల్స్ 62, డెవాన్ కాన్వే 56, సిరాజ్ 2/40)

భారత్ ఇన్నింగ్స్ : 306/6 (విరాట్ కోహ్లి 93, శుభ్‌మన్ గిల్ 56, శ్రేయస్ అయ్యర్ 49, జెమీసన్ 4/40)




# 'మన శంకరవరప్రసాద్ గారు' మూవీ రివ్యూ



మెగాస్టార్ చిరంజీవి సినిమా రిలీజ్ అంటే అభిమానులకు పండగ వాతావరణమే. పైగా సంక్రాంతి సీజన్‌లో ఆయన సినిమా వస్తుందంటే అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అలాంటి భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన సినిమా మన శంకరవరప్రసాద్‌గారు. వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి ప్రేక్షకులకు ఎంతవరకు వినోదం పంచిందనేదే ఇప్పుడు ప్రధాన చర్చ.

శంకరవరప్రసాద్ (చిరంజీవి) ఒక నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్. కేంద్రమంత్రి శర్మ (శరత్ సక్సేనా) భద్రతా బాధ్యతలు చూసే వ్యక్తి. మంత్రి శంకరవరప్రసాద్‌ను తన కుటుంబ సభ్యుడిలా చూసుకుంటాడు. భార్య శశిరేఖ (నయనతార) నుంచి విడిపోయిన శంకరవరప్రసాద్ తన పిల్లలకు దూరంగా జీవిస్తున్నాడన్న విషయం తెలిసిన మంత్రి, పిల్లలతో అతడిని కలిపే ప్రయత్నం చేస్తాడు. బోర్డింగ్ స్కూల్‌లో చదువుతున్న తన పిల్లలకు దగ్గరవ్వాలనే ఉద్దేశంతో శంకరవరప్రసాద్ పీఈటీగా ఆ స్కూల్‌లో చేరతాడు. అక్కడ జరిగిన సరదా సంఘటనలు, పిల్లలతో ఏర్పడే అనుబంధం కథకు ప్రధాన బలం. అసలు శంకరవరప్రసాద్, శశిరేఖ ఎందుకు విడిపోయారు? వారి ప్రేమకథ ఏంటి? పిల్లలు తండ్రిని గుర్తిస్తారా? ఈ మధ్యలో మైనింగ్ వ్యాపారి వెంకీ గౌడ (వెంకటేశ్) ఎంట్రీ కథను ఏ మలుపు తిప్పింది? అన్న విషయాలు తెరపై చూడాల్సిందే. దర్శకుడు అనిల్ రావిపూడి ఈ సినిమాను పూర్తిగా పండగ వినోదంగా తీర్చిదిద్దారు. కథలో లాజిక్స్, లోతైన భావోద్వేగాలు వెతకకుండా థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకుడు నవ్వుతూ బయటికి వెళ్లాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తుంది. కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన సినిమా ఇది.

చిరంజీవిని ఒక ఫ్యామిలీ మ్యాన్‌గా చూపించిన విధానం ఆకట్టుకుంటుంది. ఆయన కామెడీ టైమింగ్, హావభావాలు అభిమానులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. తొలి ఫైట్‌తో చిరు ఎలివేషన్ మొదలవుతూనే, ఆ తర్వాత పాటలు, హాస్య సన్నివేశాలతో సినిమా సరదాగా సాగిపోతుంది. భార్యాభర్తల మధ్య వచ్చే సన్నివేశాలు కూడా హాస్యంగానే చూపించారు.

ప్రథమార్థం మొత్తం స్కూల్ నేపథ్యంతో నవ్వులు పంచుతుంది. పిల్లల చుట్టూ తిరిగే సన్నివేశాలు కుటుంబ ప్రేక్షకులకు నచ్చేలా ఉంటాయి. అయితే ద్వితీయార్థంలో కథ కాస్త నెమ్మదించినట్టుగా అనిపిస్తుంది. ఇన్వెస్టిగేషన్ సీన్స్ కొంత సాగదీతగా అనిపించినా, వెంకటేశ్ ఎంట్రీతో మళ్లీ సినిమా ఊపందుకుంటుంది.

చిరంజీవి - వెంకటేశ్ కలిసి కనిపించిన సన్నివేశాలు అభిమానులకు పండగే. పాటల్లో ఇద్దరూ కలిసి స్టెప్పులు వేయడం, వారి మధ్య సాగే సరదా డైలాగ్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. లాజిక్స్‌ను పక్కన పెట్టి చూస్తే ఈ సినిమా మంచి వినోదాన్ని అందిస్తుంది.

చిరంజీవి ఈ సినిమాకు ప్రధాన బలం. కామెడీ, యాక్షన్, డ్యాన్స్ అన్నింటిలోనూ తన అనుభవాన్ని చూపించారు. వెంకటేశ్ అతిథి పాత్రలో స్టైలిష్‌గా మెప్పించారు. నయనతార శశిరేఖ పాత్రకు పూర్తి న్యాయం చేశారు. కేథరిన్, హర్షవర్ధన్, అభినవ్ గోమఠం తమ పాత్రల మేరకు నవ్వులు పంచారు. చిరంజీవి తల్లిగా జరీనా వహాబ్ పాత్ర కీలకంగా నిలుస్తుంది.

సాంకేతికంగా సినిమాకు మంచి మార్కులే పడతాయి. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంటుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం సినిమాకు ప్లస్ పాయింట్. పాటలు, వాటి చిత్రీకరణ పండగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.



## 14న థియేటర్లలోకి రానున్న 'నారీ నారీ నడుమ మురారి'

యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న కొత్త చిత్రం 'నరి నరి నడుమ మురారి' ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రానున్న ఈ ఫీల్-గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పంచుతోంది. పాత ప్రేమ కథ తన ప్రస్తుత వైవాహిక జీవితాన్ని నాశనం చేయకుండా ఓ యువకుడు పడే పాట్లను సరదాగా చూపించారు. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం జనవరి 14న థియేటర్లలోకి రానుంది.




ట్రైలర్‌ను పరిశీలిస్తే, కథానాయకుడు గౌతమ్ (శర్వానంద్) పాత్రను పరిచయం చేశారు. ఇంజినీరింగ్ చదివి ఆర్కిటెక్ట్‌గా ఎందుకు పనిచేస్తున్నావని కాబోయే మామ అడిగిన ప్రశ్నకు, "నేను మాత్రమే కాదు, బీటెక్ చదివిన ఏ అబ్బాయి కూడా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పలేదు" అని చెప్పే డైలాగ్ యువతను ఆకట్టుకుంటోంది. నిత్య (సాక్షి వైద్య)తో పెళ్లైన తర్వాత, గౌతమ్ జీవితంలోకి అతని మాజీ ప్రియురాలు (సంయుక్త) తిరిగి వస్తుంది. తమ పాత కథ గురించి భార్యకు చెప్పాలని ఆమె పట్టుబట్టడంతో వచ్చే సమస్యల చుట్టూ సినిమా తిరుగుతుందని స్పష్టమవుతోంది. ఈ సినిమా విడుదలలో చిత్ర బృందం ఓ కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. జనవరి 14న సాయంత్రం 5:49 గంటల నుంచి షోలు ప్రారంభమవుతాయని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఉదయం షోలతో ప్రారంభమయ్యే నివాలకు భిన్నంగా, సాయంత్రం షోను ఎంచుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

సంక్రాంతికి, ముఖ్యంగా జనవరి 14వ తేదీకి శర్వానంద్‌కు మంచి సెంటిమెంట్ ఉంది. గతంలో ఆయన నటించిన 'శతమానం భవతి', 'ఎక్స్‌ప్రెస్ రాజా' చిత్రాలు ఇదే తేదీన విడుదలై ఘన విజయం సాధించాయి. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా, జ్ఞాన శేఖర్ వి.ఎస్, యువరాజ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**